**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,** **తేదీ : 24.09.2015**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

**విషయము : సుబాబుల్ రైతుల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ...**

--- 0 ---

**అయ్యా,**

రాష్ట్రంలో సుబాబుల్ పండిస్తున్న కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాల రైతులకు సిరిపూర్ పేపర్ మిల్లు 20 కోట్ల రూపాయలు బకాయి పడింది. గత ఏడాది ఏప్రిల్ నుండి ఇవి పెండింగ్‌లో ఉన్నాయి. అప్పటినుండి కృష్ణా జిల్లా రైతుల కలెక్టరు, మార్కెటింగ్ శాఖ జె.డి, మరియు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి, కమీషనర్ సమక్షంలో చర్చలు జరిగాయి. 2014 అక్టోబరు నాటికి మొత్తం బకాయిలు చెల్లించే విధంగా వ్రాతపూర్వక ఒప్పందాలు ఉన్నప్పటికీ నేటికి ఒక్క రూపాయి కూడా తీర్చలేదు. పైగా గతంలో రైతులకు చెల్లించిన 1.36 కోట్లలో 9లక్షల రూపాయల చెక్కులు బౌన్స్ అయ్యాయి. ఈ సంవత్సరంన్నర కాలంలో రైతులు నాలుగు దఫాలుగా ఆందోళనలు చేశారు. పరిష్కరిస్తామని హామీలిచ్చారు మినహా బకాయిలు చెల్లించడం లేదు.

మూడు సంవత్సరాల సాగు అనంతరం రైతులు కర్ర నరికి, కంపెనీలకు తోలారు. నరకటానికి, తోలకం డబ్బులు కూడా రైతాంగం అప్పులు తెచ్చి చెల్లించారు. ఈ డబ్బులు వస్తాయన్న నమ్మకంతో పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు, ఆరోగ్యం, ఇతర కుటుంబ అవసరాల కోసం వడ్డీలకు అప్పులు తెచ్చారు. నాలుగేళ్ళుగా ఈ అప్పుఉ కొనసాగుతూనే ఉన్నాయి. అప్పులు ఇచ్చిన వారు తమ బాకీ చెల్లించాలని రైతాంగాన్ని వత్తిడి చేస్తున్నారు కొద్దిమంది తమ పిల్లల చదువులను మధ్యలోనే ఆపేశారు. మరికొంత మంది వైద్య అవసరాలకు కూడా ఈ డబ్బు కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతాంగమంతా

ఏకమై ఈ నెల 21 నుండి నందిగామ మార్కెట్ యార్డు వద్ద నిరవధిక ఆందోళనకు దిగారు. వీరితో కుటుంబసభ్యులు కూడా రోడ్డెక్కారు. కాని ఇంతవరకు సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రులు వీరి గోడు వినలేదు. బకాయిల గురించి మాట్లాడడం లేదు.

చట్ట పరమైన చర్యల కోసం ఆగకుండా ముందుగా రాష్ట్ర మార్కెట్ సెస్సు నిధి నుండి రైతుల బకాయిలు చెల్లించాలని కోరుతున్నాము. కంపెనీ నుండి రికవరీ చేసిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం జమ చేసుకోవచ్చు. రైతులకు బకాయి పడిన కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ క్రమంలో కంపెనీ నుండి ఆర్.ఆర్. యాక్టు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆ బకాయిలను రాబట్టు కోవచ్చు. ఇప్పటికే పొగాకు రైతుల ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సమస్యను ఇలాగే ఉపేక్షిస్తే సుబాబుల్ రైతులు మరింత ఒత్తిడికి లోనవుతారు. అందువల్ల మీరు వ్యక్తిగత చొరవ తీసుకుని ఏడాదిన్నర కాలంగా రైతులకు బకాయి పడిన సొమ్మునుచెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**అభివందనములతో...**



**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి